సేవాలాల్ జయంతిలో భాగంగా జనగామ పట్టణంలో భోగ్ బండారో కార్యక్రమం నిర్వహిస్తున్న లంబాడ గిరిజనులు

దేవరుప్పుల : ధరావత్ తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు

స్టేషన్‌ఘన్‌పూర్ : మాట్లాడుతున్న లంబాడ ఐక్య వేదిక నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్

గిరిజనుల సంస్కృతీసంప్రదాయాలు చాలా గొప్పవి

- సేవాలాల్ జయంతి వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి
- జిల్లా వ్యాప్తంగా నివాళులర్పించిన గిరిజనులు

పాలకుర్తి : అధికారులు లేకున్నా సంత్ సేవాలాల్ జయంతి వేడుకల అధికారిక సభ

పాలకుర్తి, ఫిబ్రవరి 15 : బంజారాలు ప్రకృతి బిడ్డలనీ, వారి సంస్కృతీసంప్రదాయాలు చాలా గొప్పవని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం సేవాలాల్ జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలోని సేవాలాల్ గుడి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పాల్గొని గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేశారు. ముందుగా భోగ్ బండారో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ గుడి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి భవనాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, లావుడ్యా మంజులభాస్కర్, సేవాలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ హమ్యానాయక్, ధరావత్ సురేశ్‌నాయక్, సునీత, రాజేశ్‌నాయక్, బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, చక్రాల రఘు, భూమ రంగయ్య, గుగ్గిళ్ల ఆది నారాయణ, వెంకటేశ్, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

అధికారులు లేని అధికారిక సభ..

పాలకుర్తి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకలు అధికారులు లేని అధికారిక సభగా జరిగింది. సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న గత రెండు రోజుల క్రితం గిరిజన సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా ఏటా నిర్వహిస్తోంది. ఈ అధికారిక కార్యక్రమానికి ప్రభుత్వం జిల్లా లేదా డివిజన్ స్థాయి అధికారిని కమిటీ చైర్మన్‌గా నియమిస్తోంది. ఈసారి మాత్రం అందుకు విరుద్ధంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం గిరిజనులను విస్మయానికి గురి చేస్తోంది. ఈ ఏడాది ఆర్డీవోతోపాటు తహసీల్దార్లు ఎవరు కూడా ఉత్సవాలకు రాకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై తహసీల్దార్ పీ శ్రీనివాస్‌ను వివరణ కోరగా సేవాలాల్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తోందని, మీటింగ్ ఉన్నందున ఆర్డీవో, తాము హాజరుకాలేక పోయామన్నారు.

తుమ్మసముద్రంకుంట తండాలో..

పాలకుర్తి మండలంలోని తుమ్మ సముద్రం కుంట తండాలో సేవాలాల్ జయంతి వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ భూక్యా తిరుపతినాయక్, గోర్ బంజారా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోర్ బంజారా యూత్ అధ్యక్షుడు ధరావత్ లకుపతి, ప్రధాన కార్యదర్శి ధరావత్ భాస్కర్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. బీఆర్ఎస్ గిరిజన నాయకులు బానోత్ మహేందర్, లకావత్ నాగరాజు, సురేశ్, లకావత్ వెంకట్, తండావాసులు ధరావత్ బాలునాయక్, బాలునాయక్, దేవేందర్, భాను, భూక్యా గోర్యానాయక్, ఆలునాయక్, రమేశ్ నాయక్, బాలోజీనాయక్ పాల్గొన్నారు.

జనగామ పట్టణంలో..

జనగామ, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ)/జనగామ చౌరస్తా : లంబాడ గిరిజనుల ప్రత్యక్ష దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గిరిజన నాయకులు అన్నారు. సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్‌నగర్, జయశంకర్‌నగర్‌లో మూడ్ లక్ష్మణ్‌నాయక్, అజ్మీరా స్వామినాయక్, భూక్యా తులసిరామ్‌నాయక్ ఆధ్వర్యంలో లంబాడజాతి సంప్రదాయం ప్రకారం వేర్వేరుగా భోగ్ బండారో ప్రారంభ వేడుకను నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్, మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, బంజారా నాయకులు భూక్యా చందునాయక్ మాట్లాడుతూ దేశంలో 12కోట్ల మంది బంజారా జాతి బిడ్డల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. దేశవ్యాప్తంగా సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించి క్యాలెండర్ ఇయర్‌లో చేర్చి సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్టీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి, తెలంగాణలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని, జిల్లా కేంద్రంలో బంజారా భవన్ ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బిక్కు నాయక్, భూక్యా వాసునాయక్, లకావత్ నరేశ్‌నాయక్, డాక్టర్ శంకర్‌నాయక్, డాక్టర్ రఘు నాయక్, కుర్ర రాజేందర్, ధరావత్ నాగేందర్, బానోత్ హరిలాల్, అజ్మీరా సురేశ్, బానోత్ జయరాం, లాల్మనాయక్, ధరావత్ శంకర్, ధరావత్ మహేందర్, కొర్ర కాలు రామ్, రామావత్ మీట్యా నాయక్, లచ్చి రాం, దస్రు, సోముల కీమా, నవీన్‌నాయక్, కిషన్, గోర్ సింగ్, జితేందర్, బాలునాయక్, శివరాం వెంకన్న, వెంకటేశ్వర్లు, పాండు, కనకరాజు, ధర్మభిక్షం నాయక్, లంబాడి గిరిజన నాయకులు వాంకుడోత్ అనిత, కాలురామ్, గుగులోత్ కనకరాజు, నేనావత్ రాజు, తేజావత్ సంతోశ్, గుగులోత్ రాజు, వెంకట్, రామచంద్రు, ఈశ్వర్‌నాయక్ పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : మండల కేంద్రంలో సేవలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు ధరావత్ రమేశ్, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు మోహన్‌నాయక్, మల్కపేట గ్రామ మాజీ సర్పంచ్ రజితారవీందర్, సేవాలాల్ సేన నాయకులు సుమన్, వినోద్, సురేశ్, బీంసింగ్, కిష్టయ్య, అశోక్, రామకృష్ణ, అరుణ్, రవి పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : ధరావత తండాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు కున్సోత్ బిక్కు, సలహాదారుడు స్వామి నాయక్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సేన సభ్యులు ధరావత్ రవీందర్, బానోత్ గేమానాయక్, సాయి కుమార్, కీమానాయక్, లక్ష్మణ్, రాము, దేవూ, చంద్రశేఖర్, శ్రీనివాస్, దేవా, రవి, సావిత్ర, బాచ్య, మధుకర్, వినయ్ ఉన్నారు.

తరిగొప్పలలో..

తరిగొప్పుల : మండలంలోని బోజ్యాతండాలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జమ్లాల్, మాజీ సర్పంచ్ తిరుపతి, ముడావత్ రాజు, అంజయ్య, దేవానాయక్, కిషన్, హరిలాల్, వినోద్, తండావాసులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయం ఏర్పాటు చేయాలి..

స్టేషన్ ఘన్‌పూర్ : నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వం సేవాలాల్ ఆలయం ఏర్పాటు చేయాలని లంబాడి ఐక్య వేదిక (ఎల్ఐవీ) నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా రవీందర్ కోరారు. శనివారం మండలంలోని మాన్‌సింగ్‌తండాలో సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. భూక్యా దేవ్‌సింగ్‌నాయక్, పాప, బిక్కు, హరన్ నాయక్, రవీందర్, చరణ్, శ్రీనివాస్, రాములు, లావుడ్యా సోమాని, బానోత్ మిట్టు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండలంలోని పొట్టిగుబ్బడి తండాలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సేవాలాల్ ట్రస్టు చైర్మన్ గుగులోతు మోతీలాల్ నాయక్, గిరిజన నాయకులు కేతావత్ మాల్యానాయక్, బానోత్ భిక్షపతినాయక్. భూక్యా హుస్సేన్ నాయక్, బానోత్ జేతురాం, చంద్రునాయక్. గుగులోత్ రాములునాయక్, పూజారి సాలమ్మ పాల్గొన్నారు.

నర్మెట : వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు

తరిగొప్పుల : జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న గిరిజనులు

ఎమ్మెల్యే పల్లాను తన నివాసంలో పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

ఎమ్మెల్యే పల్లాకు ఎర్రబెల్లి, రాజయ్య పరామర్శ

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 15 : వెన్నునొప్పితో బాధపడుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చిందోళ్ల చరిత్ర పరిశోధనా గ్రంథం ఆవిష్కరణ

చిందోళ్ల గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న కిషన్‌రెడ్డి

దేవరుప్పుల, ఫిబ్రవరి 15 : చిందోళ్ల చరిత్ర అనే పరిశోధనా గ్రంథాన్ని శనివారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య ఆవిష్కరించారు. ఈ సాహిత్య, సాంస్కృతిక గ్రంథాన్ని డాక్టర్ గడ్డం మోహన్‌రావు రాశారు. తరతరాలుగా చిందులు పోషిస్తున్న కళలు, వారి జీవితగాథ ప్రతిబింబిస్తుందని వారన్నారు. కార్యక్రమంలో లంకల సందీప్‌రెడ్డి, గడ్డం హిమగిరి ఉన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

దేవరుప్పుల, ఫిబ్రవరి 15 : ప్రస్తుత సమాజంలో ప్రజలకొస్తున్న అనేక రుగ్మతలకు కారణం పౌష్టికాహార లోపాల వల్లనేనని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వడ్లకొండ సావిత్రి అన్నారు. ఐకేపీ కార్యాలయంలో శనివారం మహిళా సంఘాల ప్రతినిధులకు పౌష్టికాహార ఆవశ్యకత–ఆరోగ్యం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్‌పర్సన్‌గా హాజరైన సూపర్‌వైజర్ సావిత్రి మాట్లాడుతూ బలవర్ధక ఆహారం తీసుకున్న కుటుంబాలకు అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావని అన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు నల్ల ఉమ, ఏపీఎం వెంకట్‌రెడ్డి, సీసీలు సోమనారాయణ, వసంత, ఉమ, కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల మహిళా సమాఖ్యల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 15 : జఫర్‌గఢ్ గ్రామ పంచాయతీ పరిధిలోని మహిళలకు మహి హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జఫర్‌గఢ్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో హనుమకొండలోని మహి ఆసుపత్రి వైద్యులు ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. శిబిరంలో 14 ఏళ్ల నుంచి 50 ఏళ్ల వయస్సు కలిగిన మహిళలకు గైనిక్ సమస్యలు, బీపీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు ఇవ్వనున్నామన్నారు.

బాలిక వివాహాన్ని ఆపిన అధికారులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 15 : మండలంలోని దేవునిగుట్ట తండాలో ఓ బాలికకు శనివారం జరుగుతున్న వివాహాన్ని జిల్లా బాలికా సంరక్షణ అధికారులు ఆపారు. ఇదే మండలం దుబ్బ తండాకు చెందిన అబ్బాయితో దేవునిగుట్టకు తండాకు చెందిన బాలికతో పెళ్లి నిశ్చయమైంది. మైనర్ కావడంతో సమాచారం అందుకున్న జిల్లా బాలికా సంరక్షణ అధికారి సూర్యప్రకాశ్, స్థానిక పోలీసులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రశాంత్ బాలిక ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలికకు పెళ్లి వయస్సు వచ్చే వరకు శనివారం జరగాల్సిన వివాహాన్ని నిలిపివేయాలన్నారు. మరోవైపు పెళ్లి కుమారుడికి ఈ విషయాన్ని తెలియజేశారు. దీంతో పెళ్లి ఆగిపోగా మైనర్ బాలికను జిల్లా బాలికా సంరక్షణ సమితి అధికారులు తమ పర్యవేక్షణలో ఉంచారని సూర్యప్రకాశ్ తెలిపారు.

33మంది డీఎస్సీ అభ్యర్థులకు కాంట్రాక్ట్ టీచర్ పోస్టులు

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 15 : డీఎస్సీ 2008లో ఎంపికై జనగామ జిల్లాకు కేటాయించిన 33మంది అభ్యర్థులకు శనివారం కాంట్రాక్ట్ టీచర్లుగా ఉద్యోగాలు కల్పించడానికి కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. సరైన ధృవీకరణ పత్రాలు సమర్పించిన వారు విధుల్లోకి వెళ్లడానికి పాఠశాలలను కేటాయించినట్లు డీఈవో ఎం రమేశ్ తెలిపారు. అపాయింట్‌మెంట్ ఆర్డర్ పొందిన అభ్యర్థులు సోమవారం సంబంధిత మండలానికి చెందిన ఎంఈవో దగ్గర రిపోర్ట్ చేసి, రూ.100 బాండ్ పేపర్, జిరాక్స్ సర్టిఫికెట్లను అందజేసి జాయినింగ్ ఆర్డర్ పొందాలని డీఈవో పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు రవికుమార్, యాదగిరి, మల్లికార్జున్, శ్రీధర్, నూరోద్దీన్, రామరాజు, కిరణ్ పాల్గొన్నారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 15 : జనగామ రైల్వేస్టేషన్‌కు సమీపంలో శనివారం దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాజీపేట జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, కానిస్టేబుల్ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన గండ్ర దినేశ్ (25) ప్రైవేట్ జాబ్ చేస్తూ, జీతం డబ్బులు బతుకు దెరువుకు సరిపోకపోవడంతో మనస్తాపం చెంది రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

ఒకరిపై కేసు నమోదు

రఘునాథపల్లి, ఫిబ్రవరి 15 : నిబంధనలకు విరుద్ధంగా వాగు నుంచి ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై నరేశ్‌యాదవ్ తెలిపారు. ఈనెల 14న రాత్రి తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా నిడిగొండ గ్రామానికి చెందిన మల్లా రాజు అనే వ్యక్తి నిడిగొండ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని ట్రాక్టర్‌ను సీజ్ చేసి రాజుతోపాటు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. అలాగే కోమల్ల టోల్ ప్లాజా వద్ద వెంకటాయపాలెం గ్రామానికి చెందిన నూనెముంతల రాజు నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్ముతుండగా పట్టుకొని రూ.2వేల విలువగల పొగాకు ఉత్పత్తులను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా నరేందర్

దేవరుప్పుల, ఫిబ్రవరి 15 : మండల ఆటో యూనియన్(టాటా మ్యాజిక్) అధ్యక్షుడిగా కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చింత నరేందర్ ఎంపికయ్యాడు. మండల కేంద్రంలో శనివారం జరిగిన ఎన్నికల్లో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షుడిగా మామిడి సైదులు, ప్రధాన కార్యదర్శిగా పంగ వెంకన్నను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మాజీ అధ్యక్షుడు రెడ్డిరాజుల ఎల్లప్ప, పసుపులేటి సోమన్న, బస్వ భాస్కర్, జోగు నవీన్, శిరవేణి సంపత్, బానోత్ జితేందర్, దుద్దుల భాస్కర్, సంతోష్ ఉన్నారు.

మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మహేశ్

రఘునాథపల్లి, ఫిబ్రవరి 15 : మున్నూరుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఆకుల మహేశ్‌ను నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాజు తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు మోడల్ స్కూల్ విద్యార్థులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 15 : మండలంలోని మోడల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థులు రన్నింగ్‌లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా. ఏ వేణుగోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించిన 400మీటర్ల అథ్లెటిక్స్ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన రుత్విక్‌కృష్ణ, రాంచరణ్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వీరు ఈ నెల 18, 19 తేదీల్లో ఉస్మానియ యూనివర్సిటీలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

HOUSE FOR SALE

★ ఉర్సుగుట్ట మండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime Schoolకు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666/8309035091
NTW-27793

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9949189357, 7287998022
NTW-332460

HOUSE FOR SALE

★45 చ.గ.ల G+2 ఫర్నిషింగ్‌తో క్లియర్ టైటిల్ గలది. మెయిన్ రోడ్‌కు దగ్గరలో, రెనాల్డ్ స్కూల్ ఎదురుగా, ఎయిర్‌పోర్ట్ రోడ్, శంభునిపేట్, వరంగల్. సెల్: 9391565095/W: +18474431516.
NTW-6554

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్

★రామన్నపేటలో 70 గజాలు, 50 గ. G+1, 400 గజాలు, 72 గజాలు, 170 గజాలు G+2, 204 గజాలు G+2, 204 G+1, 66 G+2, 120 గజాలు చమన్ మావద్ద కలవు. సంప్ర: సెల్: 8096104080, 9292104080
NTW-326585

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పొన్నాల లక్ష్మయ్య బర్త్‌డే సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా 'పొన్నాల' జన్మదిన వేడుకలు

జనగామ, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ) : మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదినం సందర్భంగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఎండీ మాజీద్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్పర్సన్లు బాల్దె విజయసిద్ధిలింగం, బండ పద్మా యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పసుల ఏబెల్, మాజీ కౌన్సిలర్లు సమద్, జూకంటి శ్రీశైలం, రాజు, సొడ మహేశ్, ఉల్లెంగుల సందీప్, ఎండీ అన్వర్‌పాషా, అబ్బాస్, మతిన్, జహంగీర్, ఎండీ గులాంపాషా, యాకూబ్ పాషా, ఎండీ ఫయాజ్, సుల్తాన్, గోవిందర్‌రెడ్డి, తుంగ సతీశ్, ఎండీఆజామ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజకుమార్, సోమేశ్వర్, కిట్టు, మడూరి రాజు, ఎండీ మొయిస్, నర్ర నవీన్ పాల్గొన్నారు.

జిల్లా టాపర్లుగా సన్‌షైన్ స్కూలు విద్యార్థులు

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 15 : జఫర్‌గఢ్‌లోని సన్ షైన్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి అబాకస్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చాటి జిల్లా టాపర్లుగానిలిచినట్లు ప్రిన్సిపాల్ షేర్ల రవి శనివారం తెలిపారు. శ్రీనివాసారామానుజం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పరీక్షా పోటీల్లో సన్‌షైన్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారన్నారు. పరీక్షా పోటీల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులు జిల్లా స్థాయి టాపర్లుగా నిలిచారని రవి తెలిపారు. ఈ సందర్భంగా కేయూ ఆడిటోరియంలో శ్రీనివాసారామానుజం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందించినట్లు తెలిపారు.

గౌడ కులస్తుల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 15 : మండలంలోని గౌడ కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా పని చేస్తామని గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) అధ్యక్షుడు గట్టు మనోహర్‌గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో గోపా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మనోహర్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గద్దె అనిల్, కోశాధికారి గట్టు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, కార్యదర్శులు వంగ సదానందం, వీరగోని పరశురాములు, సొసైటీ మాజీ చైర్మన్ గట్టు రమేశ్, సంఘం ప్రెసిడెంట్ గట్టు ఉప్పలయ్య, వైస్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఇల్లందుల నరేశ్, గట్టు కిరణ్, సురేందర్‌గౌడ్, వినయ్, గట్టు రఘు, గట్టు వెంకటస్వామి, గట్టు చందు, గట్టు చిరంజీవి, ఇల్లందుల ప్రసాద్, ఇల్లందుల రాజు పాల్గొన్నారు.

అన్నెపు యాకన్నకు ఉస్మానియా డాక్టరేట్

యాకన్న

దేవరుప్పుల, ఫిబ్రవరి 15 : దేవరుప్పులకు చెందిన అన్నెపు యాకన్న పేదరికంతోపాటు, పుట్టుకతోనే కంటి చూపుసరిగా లేక అనేక అవమానాలు ఎదుర్కొంటూ నేడు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ సాధించారు. ఉస్మానియాలోయూ నిర్సిటీలో అర్థశాస్త్రంలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యాకన్న యూజీసీ నిర్వహించిన జాతీయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఇంపాక్ట్ ఆఫ్ మిషన్ కాకతీయ ఆన్ గ్రోత్ ఆఫ్ అగ్రికల్చర్ సెక్టర్ ఇన్ తెలంగాణ స్టేట్– ఏ కేస్ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధన జరుపగా యూనివర్సిటీ డాక్టరేట్